
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 44 | మంగళవారం 3 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# జూన్ 3న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ప్రారంభం




ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి లక్ష్యం

ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు

ఏప్రిల్ 25వ తేదీ జరగనున్న ఏపీఎల్ సీజన్ -5 ఆక్షన్

జూన్ 3 నుంచి 28వ తేది వరకు జరగనున్న ఏపీఎల్ సీజన్ -5 మ్యాచ్‌లు

విశాఖతో పాటుగా మంగళగిరి, కడప స్టేడియాలలో ఏపీఎల్ మ్యాచ్‌లు

మంగళగిరి క్రికెట్ స్టేడియంలో జూన్ 3వ తేదీ ఏపీఎల్ సీజన్ -5 ప్రారంభోత్సవ వేడుకలు

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విజయవాడ మార్చి 3**

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఈ ఏడాది ఆంధ్ర ప్రీమియర్ లీగ్ జూన్ మూడో తారీఖున మంగళగిరిలో ఘనంగా ప్రారంభిస్తామని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో క్రికెట్ను అభివృద్ధి చేయాలని అనే సంకల్పంతో ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు పోతున్నామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంపీ కేసినేని శివనాథ్ రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్ర క్రికెట్ అభివృద్ధికి సంబంధించిన అనేక విషయాలను విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ -5 ను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏ సి ఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబుఏపీఎల్ జనరల్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగా రావు తెలిపారు. విజయవాడ పటమటలోని ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఏపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్స్ మీట్‌ను మంగళవారం - మిగతా 2లో







# వైయస్ జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## కుమారుడి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత





**అంకుశం న్యూస్ అమరావతి మార్చి 3**

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను వైయస్ జగన్‌కు అందజేసి, వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు. వైయస్ జగన్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.

# చంద్ర గ్రహణం కారణంగా తిరుమల వెంకన్న ఆలయం మూత

## టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి

**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 3**



చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీవారి ఆలయం మూసివేసినట్లు టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి తెలియజేశారు. ఆలయ ద్వారాలు మూసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ క్యూలైన్ లో ఉన్న ప్రతి భక్తుడికి దర్శనం చేయించి అనంతరం ఆలయ ద్వారాలు మూసివేనట్లు చెప్పారు. ఆలయ మూత సమయంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రం, లడ్డూ విక్రయ కేంద్రాలు కూడా మూసి వేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు అన్ని చోట్ల పులిహోర ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని చెప్పారు. సాయంత్రం ఆలయ శుద్ధి, పుణ్యహావచనం అనంతరం భక్తులను క్యూలైన్లలోకి అనుమతిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీసుబ్బరాయుడు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**హైదరాబాద్**



ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించాలని, ఐదు దశల్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సమావేశంలో మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. : 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యంపై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలని, మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లుల చెల్లించాలని పేర్కొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికకు నోడల్‌శాఖగా ప్రణాళికశాఖ వ్యవహరించనున్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయి, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు చేపట్టనున్నారు. మే 2న నియోజకవర్గస్థాయి, మే 22న జిల్లాస్థాయి కార్యక్రమాలు, ఈ నెల 6న ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. 99 రోజుల్లో శాఖలవారీగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ రూపకల్పించనున్నారు.

# జూన్ 3న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా సీజన్‌లో పాల్గొననున్న 7 జట్ల ఓనర్స్ హాజరై ఏపీఎల్ సీజన్-5 నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. .గత సీజన్ కంటే భిన్నంగా , ఘనంగా ఏపీఎల్ సీజన్-5 ఉంటుందన్నారు. సీజన్ విజయవంతంకు క్రీడాకారులు ఎంత ముఖ్యమో జట్ల యజమానులు కూడా అంతే ముఖ్యమని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ భావిస్తోందన్నారు.

గత సీజన్ వరకు మ్యాచ్‌లు విశాఖపట్నంకు మాత్రమే పరిమితం కాగా, ఈ సీజన్‌లో విశాఖతో పాటుగా మంగళగిరి, కడప స్టేడియాలలో సైతం మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఏపీఎల్ సీజన్ -5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు సహకరించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సీజన్-5లో మ్యాచ్‌లు జరిగేందుకు వీలుగా రూ.35 కోట్లతో మంగళగిరి స్టేడియాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. మ్యాచులు జరిగే ప్రతి స్టేడియంలోనూ వేలాది మంది కూర్చుని మ్యాచ్‌లను చూసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గత సీజన్‌లో ఏపీఎల్ సాంగ్‌కు విశేష ఆదరణ లభించిందని, ఏపిఎల్ అంటే ప్రతి ఒక్కరికీ తెలిసే వీలు కలిగిందన్నారు.

గ్రామీణ స్థాయిలో కూడా క్రికెట్ క్రీడాకారులకు దోహద పడేలా ఈ ఏడాది సీజన్ ఉండబోతోందని తెలిపారు. తద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లో క్రికెట్ బలపడటానికి ఏపీఎల్ దోహదపడుతుందన్నారు.. క్రీడాకారులకు మేలు జరిగేలా క్రీడాకారుల ఆక్షన్ అమౌంట్‌ను కూడా రూ.45 లక్షల నుంచి 55 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. గత సారి కంటే ముందుగానే ఈ దఫా సీజన్ ప్రారంభం అవుతుందని, సీజన్-5 మ్యాచ్‌లు జూన్‌లో ఉంటాయన్నారు.

ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) మాట్లాడుతూ...ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) 2026 సీజన్ ఏ విధంగా విజయవంతంగా నిర్వహించాలననే దానిపై సమావేశం జరిగిందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున ఏపీఎల్ ప్రభావం ఈసారి రాష్ట్రవ్యాప్తంగా ఉండేలా ఏర్పాట్లు చేసామని తెలిపారు.

గతసారి విశాఖపట్నంకి ఏపీఎల్ పరిమితమైందనీ, ఈసారి ఆ విధంగా కాకుండా విశాఖపట్నం తో పాటుగా రాజధాని అమరావతి ప్రాంతమైన మంగళగిరి, కడప స్టేడియం లలో మ్యాచ్‌లు జరుగుతాయని వివరించారు.

రానున్న కాలంలో ఏపీఎల్ ప్రధాన కార్యాలయం మంగళగిరి క్రికెట్ స్టేడియం కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఏపీఎల్ సీజన్ మ్యాచ్‌ల నిర్వహణకు మంగళగిరి స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామనీ, రెండు నెలల వ్యవధిలో స్టేడియంను అభివృద్ధి చేస్తామన్నారు. కడప స్టేడియంలో సైతం చిన్నచిన్న పనులు పూర్తిచేసి ఈ సీజన్ ఏపీఎల్ మ్యాచులు అక్కడ జరిగేలా చూస్తామన్నారు.

రూరల్ క్రికెట్ అనే నినాదంతో పనిచేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు చేయూతనిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళు తుందని తెలిపారు. ఆ క్రమంలో కాకినాడ, భీమవరం , అనంతపురం లలో కూడా క్రికెట్ ప్రాక్టీస్ మ్యాచ్లు జరిగేలా స్టేడియాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగళూరు తరహాలో విజయవాడ మూలపాడు స్టేడియంను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈసారి ఏపీఎల్ సీజన్ ప్రిపరేషన్ మ్యాచ్లను సైతం అన్ని ప్రాంతాలలో జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని నియోజకవర్గాలలోనూ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఏసీఏ కార్యాచరణ రూపొందించిందన్నారు.

అందుకు నాందిగా జరుగుతున్న ఏపీఎల్ సీజన్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఏపీఎల్ పై మీడియా అవగాహన కల్పిస్తే గ్రామీణ పేద క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంగళగిరి, కడపలలో కూడా జోనల్ మ్యాచ్‌లు కూడా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ...ఏపీఎల్ సీజన్ నిర్వహణ గురించి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం 7 టీంల యజమానులతో జరిగిందని తెలిపారు. ఏపీఎల్ సీజన్ విశాఖ, మంగళగిరి, కడప స్టేడియాలలో జరుగుతుందన్నారు. సీజన్లో పాల్గొనే క్రీడాకారుల ఆక్షన్ ఏప్రిల్ 25న ఉంటుందన్నారు. జూన్ 3వ తేదీ సీజన తొలి మ్యాచ్ మంగళగిరిలో జరుగుతుందన్నారు. జూన్ 28న విశాఖపట్నంలో ఫైనల్ మ్యాచ్ ఉంటుందన్నారు. ఈసారి డొమెస్టిక్ జిల్లా మ్యాచులను రెండు నెలలు ముందుగానే నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారుల ఆక్షన్ ఏప్రియల్ 25న ఉంటుందని తెలిపారు. ప్రతిభను క్రీడాకారుల ను ఎంపిక చేసి ఏపీఎల్ నిర్వహిస్తామని, ఈసారి ఏపీఎల్ లో ఐపీఎల్ మ్యాచ్లలో ఆడిన నితీష్ రెడ్డి వంటి వారు కూడా ఓ జట్టులో ఆడతారని తెలిపారు. ఏపీఎల్ పూర్తయ్యే వరకు ప్రతి జట్టుకు రిటైర్డ్ పోలీస్ అధికారిని ఎతిక్ ఆఫీసర్గా పెడుతున్నామన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో .... భీమవరం బుల్స్ టీం ఓనర్ కె. శివనాద్, ఐసిఏ సభ్యులు వైయస్ రంగనాథ్, ఏసీ ఏ కౌన్సిలర్ విష్ణు దంత్ , తుంగభద్ర వారియర్స్, శేషు క్యాపిటల్ అమరావతి రాయల్స్, భీమవరం బుల్స్ , విజయవాడ సన్ షైనర్స్, శ్రీకాంత్ కాకినాడ కింగ్స్, విమల్ కుమార్ సింహాద్రి వైజాగ్ లయన్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ యజమానులు , ప్రతినిధులు పాల్గొన్నారు.

# చర్చలు, దౌత్యానికే భారత్ మద్దతు

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలపై దాడులు జరగడంపై ప్రధాని నరేంద్రమోదీ ఆందోళన వ్యక్తం చేశారు. గత 48 గంటల్లో ప్రధానమంత్రి 8 పశ్చిమాసియా దేశాల అధినేతలతో మాట్లాడారు. యూఏఈ, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, జోర్డాన్, బహ్రెయిన్, ఒమన్, కువైట్, ఖతార్ నాయకులతో మాట్లాడారు. అటు కేంద్ర విదేశాంగ శాఖ కూడా ఆందోళ వ్యక్తం చేసింది. మరోవైపు పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితులను పర్యవేక్షించేం దుకు ఓ బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది.

మంగళవారం మధ్యాహ్నం ఒమన్ సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్, కువైట్ యువరాజు షేక్ సబాహ్ అల్ ఖలేద్, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. ఒమన్, కువైట్? దేశాల్లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం, భద్రతా అంశాలపై ప్రధాని మోదీ చర్చించారు. గత రెండు రోజుల్లో మొత్తం 8 దేశాధినేతలతో చర్చలు జరిపారు. ఆయా దేశాల సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతను ఉల్లంఘిస్తూ జరిగిన దాడులను ఖండించారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ వారి ప్రజలతో ఐక్యతగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

### ఆందోళన వ్యక్తం చేసిన విదేశాంగ శాఖ

అటు పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై విదేశాంగ శాఖ కూడా తీవ్ర ఆందోళ వ్యక్తం చేసింది. పవిత్ర రంజాన్ మాసంలో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి దిగజారడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రకటనను విడుదల చేసింది. ఘర్షణ మరింత తీవ్రరూపం దాల్చడంతో పాటు ఇతర దేశాలకు కూడా విస్తరించిందని తెలిపారు. విధ్వంసం, ప్రాణనష్టం పెరుగుతుండగా సాధారణ జీవనం, ఆర్థిక కార్యకలాపాలు



స్తంభించాయని పేర్కొంది. అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలు పెరగకుండా నివారించాలని, పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని భారత్? కోరినట్లు తెలిపింది. గల్ఫ్ ప్రాంత భద్రత, స్థిరత్వంలో కీలక వాటా కలిగిన సమీప పొరుగు దేశంగా ఈ పరిణామాలు తమకు ఆందోళన కలిగిస్తున్నాటని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గల్ఫ్ ప్రాంతంలో దాదాపు కోటిమంది భారతీయులు ఉన్నారనీ వారి భద్రత, శ్రేయస్సుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వెల్లడించింది. భారతదేశ వాణిజ్యం, ఇంధన సరఫరా గొలుసులు ఈ ప్రాంతంపై ఆధారపడి ఉన్నాయన్న విదేశాంగశాఖ ఇక్కడి అంతరాయాలు దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాలను చూపుతాయని తెలిపింది. వాణిజ్య ఓడలపై దాడులను ఖండిస్తున్నామని, ఇప్పటికే పలువురు భారతీయులు మృతిచెందారని వివరించింది. గత కొన్ని రోజుల్లో జరిగిన దాడుల్లో కొందరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు కనిపించకుండా పోయారని విచారం వ్యక్తం చేసింది.

ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణమే చర్చలు,దౌత్యానికి తిరిగి రావాలని భారత్ బలంగా పునరుద్ఘాటించింది. ఘర్షణకు త్వరితగతిన ముగింపు పలకాలని కోరింది. ఇప్పటికే అనేక ప్రాణాలు కోల్పోయినందుకు సంతాపం వ్యక్తం చేసింది. ప్రభావిత దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు అక్కడి భారతీయులతో, సంఘాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని తెలిపింది. అవసరమైన సూచనలు, హెచ్చరికలు జారీ చేస్తున్నాయని, ఘర్షణ కారణంగా చిక్కుకుపోయిన వారికి సాధ్యమైన సహాయం అందిస్తున్నాయని పేర్కొంది. రాబోయే రోజుల్లో కూడా కాన్సులర్ సేవలను చురుకుగా కొనసాగిస్తామని స్పష్టం చేసింది.

### ప్రాంతీయ ప్రభుత్వాలతో సంప్రదింపులు

ఈ ప్రాంత ప్రభుత్వాలతో పాటు ఇతర కీలక భాగస్వామ్య దేశాలతో భారత్ సంప్రదింపులు కొనసాగిస్తోందని తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి తమ సమకాలీనులతో చర్చలు జరిపారని వెల్లడించింది. పరిస్థితులను నిశితంగా గమనిస్తూ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తగిన నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది.

పశ్చిమాసియా పరిణామాలపై మంత్రిత్వ బృందం ఏర్పాటు

మరోవైపు పశ్చిమాసియాలో వేగంగా మారుతున్న పరిణామాలను నిశితంగా గమనించేందుకు అంతర మంత్రిత్వ బృందాన్ని (ఇంటర్ మినిస్ట్రీయల్ గ్రూపు) కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ బృందం ప్రతిరోజూ సమావేశమై పరిస్థితులను సమీక్షిస్తోందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ మంగళవారం వెల్లడించారు.

# మౌనమే భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి లోక్?సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా సయ్యద్ అలీ ఖమేనీ హత్యపై కేంద్రం స్పందించాలని అన్నారు. ఈ విషయంలో మోదీ సర్కార్ మౌనం పాటించడం వల్ల ప్రపంచ వేదికపై భారత్?కు ఉన్న గౌరవం తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'ఈ ఘర్షణపై భారత్? నైతికంగా, స్పష్టంగా వ్యవహరించాలి. అంతర్జాతీయ చట్టాల పరిరక్షణ, మానవ ప్రాణాల రక్షణ కోసం స్పష్టంగా మాట్లాడే ధైర్యం మనకు ఉండాలి. మన విదేశాంగ విధానం సార్వభౌమత్వం, వివాదాలు శాంతియుత పరిష్కారంపై ఆధారపడి ఉంది. ఎప్పటికీ అదే విధంగా కొనసాగాలి. ప్రపంచ వ్యవస్థను నిర్వచించే మార్గంగా ఒక దేశాధినేత హత్యకు ప్రధానమంత్రి మద్దతు ఇస్తారా? ప్రధాని మోదీ ఈ విషయంలో మాట్లాడాలి. ఇప్పుడైనా మౌనం వీడాలి. ఈ మౌనం ప్రపంచంలో భారత ప్రతిష్ఠను తగ్గిస్తోంది' అని రాహుల్ గాంధీ అన్నారు.

### పశ్చిమాసియా ఉద్రిక్తతలపై రాహుల్ ఆందోళన

అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య పెరుగుతున్న ఘర్షణలపై రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సున్నితమైన ప్రాంతాన్ని పెద్ద యుద్ధానికి దారి తీసే పరిస్థితి వైపు నెట్టివేస్తున్నాయని అన్నారు. భారతీయులతో సహా కోట్లాది మంది ప్రజలు ఈ అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. భద్రతాపరమైన ఆందోళనలు వాస్తవమే



అయినప్పటికీ, సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించే దాడులు సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తాయని పేర్కొన్నారు. ఇరాన్?, ఇతర పశ్చిమాసియా దేశాలపై చేస్తున్న దాడులను ఖండించాల్సిందే అని చెప్పారు. ఇది మరింత హింసకు దారి తీస్తుందని తెలిపారు. సంభాషణ, సహనం మాత్రమే శాంతికి మార్గమని రాహుల్ గాంధీ అన్నారు.

### ప్రధాని మోదీ మౌనం వీడాలంటూ సోనియా వ్యాఖ్య

ఖమేనీ లక్ష్యంగా చేసిన హత్యపై నరేంద్ర మోదీ ప్రభుత్వం మౌనం వహిస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ కూడా స్పందించారు. మౌనంగా ఉండటం అనేది తటస్థ వైఖరి కాదని, పరాజయమని అన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ చేపట్టిన భారీ దాడిని ప్రధాని మోదీ విస్మరించారని ఆరోపించారు. కేవలం యూఏఈపై ఇరాన్ ప్రతీకార దాడిని ఖండించడానికి మాత్రమే పరిమితమయ్యారని పేర్కొన్నారు.

ఈ విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రభుత్వానికి నిస్సంపదేహంగా మద్దతు ప్రకటించారని అన్నారు. హత్యకు కేవలం 48 గంటల ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన నుంచి తిరిగి వచ్చారని తెలిపారు. నాలుగో రోజు కూడా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్? మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్ అధికారిక మీడియా భవనం సహా క్షిపణులు, రాడార్ వ్యవస్థలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానికదాడులు చేశాయి. ఇక ఇరాన్?లో ఇప్పటి వరకు 787మంది మృతి చెందారు. ఇరాన్? కూడా ప్రతీకార దాడులు చేస్తూనే ఉంది. అమెరికా సైనిక స్థావరాలపై లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోంది. ఇదిలా ఉండగా హర్ముజ్? జలసంధిని మూసివేసినట్లు ప్రటించింది. మరోవైపు లెబనాన్ రాజధాని బీరుట్‌పై కూడా ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఉద్ధృతం చేసింది. తాజాగా భూతలదాడులు చేపట్టింది. హెజ్బొల్లా కమాండ్ సెంటర్‌తో సహా ఆయుధ నిల్వ కేంద్రాన్ని ధ్వంసం చేసింది. ఇజ్రాయెల్ వైమానిక స్థావరం దిశగా డ్రోన్లు ప్రయోగించినట్లు హెజ్బొల్లా తెలిపింది. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా దాడులు కొనసాగుతాయని ప్రకటించింది. దాడులు ఆపకుంటే ప్రతీకారచర్యలు తీవ్రంగా ఉంటాయని హెజ్బొల్లా హెచ్చరించింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకు 52మంది మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ తెలిపింది. మరో 154 మంది గాయపడ్డారని వెల్లడించింది.

## ఇరాన్ సంక్షోభం...

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్ యుద్ధం కారణంగా పశ్చిమ ఆసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో, భారతదేశ ఇంధన భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ ఆందోళనలకు చెక్ పెడుతూ భారత ప్రభుత్వ వర్గాలు కీలక విషయాలను వెల్లడించాయి. ముడిచమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ నిల్వల విషయంలో భారత్ ప్రస్తుతం అత్యంత సురక్షితమైన, సౌకర్యవంతమైన స్థితిలో ఉందని స్పష్టం చేశాయి. ప్రస్తుతం దేశంలో సుమారు 25 రోజులకు సరిపడా ముడిచమురు మరియు పెట్రోలియం ఉత్పత్తుల నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో దేశంలోని రిజర్వ్ ట్యాంకుల్లో ఉన్న నిల్వలతో పాటు, ప్రస్తుతం సముద్ర మార్గంలో భారత నౌకాశ్రయాలకు వస్తున్న ఇంధన నౌకల్లోని సరుకు కూడా కలిపి లెక్కించినట్లు అధికారులు తెలిపారు. సాధారణంగా భారత్ తన ఇంధన అవసరాల్లో 85 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇందులో సుమారు 50 శాతం చమురు పశ్చిమ ఆసియా దేశాల నుంచే వస్తుంది. ఇరాన్ యుద్ధం కారణంగా ఈ ప్రాంతంలోని కీలకమైన 'హార్ముజ్ జలసంధి' గుండా జరిగే రవాణాకు ఆటంకం ఏర్పడింది. అయితే, గత కొన్నేళ్లుగా భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ తన చమురు దిగుమతులను వైవిధ్యభరితం చేసింది. కేవలం గల్ఫ్ దేశాలపైనే ఆధారపడకుండా ఆఫ్రికా, రష్యా మరియు అమెరికా దేశాల నుంచి దిగుమతులను గణనీయంగా పెంచుకుంది. దీనివల్ల హార్ముజ్ జలసంధిలో అవాంతరాలు ఏర్పడినా, భారత్‌కు వచ్చే సరఫరాలో పెద్దగా కోత పడలేదని ఓ సీనియర్ అధికారి వివరించారు. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి ప్రభుత్వ రంగ సంస్థల వద్ద రాబోయే కొన్ని వారాలకు సరిపడా స్టాక్ ఉందని, వివిధ మార్గాల ద్వారా సరఫరా కొనసాగుతోందని తెలిపారు. మరోవైపు, దేశీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, బఫర్ స్టాక్‌ను మరింత పెంచేందుకు చమురు కంపెనీలకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోలియం ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయవద్దని సూచించింది.

**వ్యూహాత్మక నిల్వలు - సామర్థ్యం:**

అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి భారత్ వ్యూహాత్మక చమురు నిల్వలను ఏర్పాటు చేసుకుంది. పాడూరులో 2.25 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం, విశాఖపట్నంలో 1.33 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం, మంగళూరులో 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన స్టోరేజ్ సౌకర్యాలు ఉన్నాయి. అదనంగా, ఒడిశాలోని చండిఖోల్ తీర ప్రాంతంలో మరో భారీ నిల్వ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశాన్ని తాకినప్పుడు లేదా సరఫరా నిలిచిపోయినప్పుడు ఈ నిల్వలను వినియోగించుకోవడం ద్వారా దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవచ్చు.

**ధరల ప్రభావం:**

సరఫరా పరంగా భారత్ సురక్షితంగా ఉన్నప్పటికీ, ధరల పెరుగుదల మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్ సంక్షోభం తర్వాత బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 80 డాలర్లు దాటింది. ఇది సుమారు 10 శాతం పెరుగుదల. చమురు ధరల పెరుగుదల వల్ల భారత్ దిగుమతి బిల్లు తడిసి మోపెడవడమే కాకుండా, దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక వృద్ధిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. గణాంకాల ప్రకారం, 2025 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్ చమురు దిగుమతుల కోసం ఏకంగా 137 బిలియన్ డాలర్లు వెచ్చించింది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 ఏప్రిల్ నుంచి 2026 జనవరి వరకు 206.3 మిలియన్ టన్నుల ముడిచమురు దిగుమతికి 100.4 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## ఇరాన్ తాజాగా చర్చలకు ప్రయత్నించింది



యుద్ధం మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తాజాగా తమతో చర్చలు జరిపేందుకు సిద్ధమైందని, కానీ అందుకు సమయం మించిపోయిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ విషయంపై స్పందించారు. "ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ (వాయు రక్షణ వ్యవస్థ), ఎయిర్ ఫోర్స్ (వాయుసేన), నేవీ (నావికాదళం) తుడిచిపెట్టుకుపోయాయి. ఇరాన్ నాయకత్వాన్ని తుదముట్టించాం. ఇప్పుడు వారు మాతో మాట్లాడాలని కోరుకుంటున్నారు. తాజాగా ఇరాన్ చర్చలు జరిపేందుకు ప్రయత్నించింది. దానికి నేను 'టూ లేట్' (ఇప్పటికే చాలా ఆలస్యమైంది) అని సమాధానమిచ్చాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. వాషింగ్టన్ పోస్ట్‌లో 'ట్రంప్ డాక్ట్రిన్' పేరుతో వచ్చిన ఒక విశ్లేషణాత్మక కథనానికి స్పందనగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకోగా, అమెరికా సైనిక చర్యలు కొనసాగుతున్నాయి. ఇరాన్ సైనిక శక్తి, నాయకత్వం తీవ్రంగా నష్టపోయాయని, యుద్ధం మరికొన్ని వారాల పాటు కొనసాగే అవకాశం ఉందని ట్రంప్ అంచనా వేశారు. అమెరికా సైనిక శక్తి తిరుగులేనిదని ఆయన ఎఎ ప్నరుద్ఘాటించారు.

## సర్కార్ ఇచ్చిన సొమ్ము- 'గుడి' నిర్మాణం కోసం ఇచ్చేసిన మహిళలు

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి ఆ గ్రామ మహిళలంతా ఒకే తాటిపైకి వచ్చారు. ప్రభుత్వం 'గృహలక్ష్మి పథకం' కింద తమ ఖాతాల్లో జమ చేస్తున్న నగదులో కొంత ఊరి దేవత గుడి కోసం విరాళంగా ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. ఓ వైపు గ్యారెంటీ పథకాల వల్ల రాష్ట్ర ఖజానాపై భారం పడుతోందని విమర్శలు వస్తున్న తరుణంలో, గృహలక్ష్మి స్కీమ్? ద్వారా వచ్చిన డబ్బుతో ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు కర్ణాటకకు చెందిన మహిళలు. ఇంతకీ వీరు ఈ నిర్ణయం తీసుకోవడం వెనుకున్న కథేంటో ఇప్పుడు చూద్దాం.

విరాళంగా గృహలక్ష్మి స్కీమ్? డబ్బులు

కర్ణాటక, గదగ్ తాలూకాలోని తిమ్మాపుర గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితం రేణుక ఎల్లమ్మ తల్లి రాతి ఆలయాన్ని నిర్మించాలని అక్కడి గ్రామస్థులు నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలో గ్రామస్థులంతా కలిసి సమష్టిగా ఓ ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఆలయ నిర్మాణానికి మొత్తంగా సుమారు కోటి రూపాయల ఖర్చు అవుతుందని అంచనా వేసుకున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి నైపుణ్యం కలిగిన శిల్పులను పిలిపించి నిర్మాణ పనులు అప్పగించారు. అయితే, ప్రారంభ దశలో గ్రామస్థులే దాదాపు 50 లక్షల రూపాయల విరాళాలు సేకరించారు. వీటితో ఆలయ పునాదులు, గోడ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అనంతరం, ఆర్థిక ఇబ్బందులు, అదనపు ఖర్చుల కారణంగా ఆలయ నిర్మాణ పనులు కొంతకాలం ఆగిపోయాయి. పనులు పూర్తి కావడానికి ఇంకా రూ.50 లక్షల కావాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆలయ కమిటీ, గ్రామస్థులు ప్రత్యామ్నాయ నిధుల కోసం అన్వేషించారు. ఈ నేపథ్యంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ద్వారా స్వచ్ఛంద విరాళాలు సేకరించాలని అభిప్రాయపడ్డారు. గృహలక్ష్మి పథకం ద్వారా వచ్చిన డబ్బును స్వచ్ఛందంగా విరాళాల రూపంలో ఇవ్వాలని మహిళలను అభ్యర్థించారు ఆ గ్రామస్థులు. దానికి వారు కూడా ఒప్పుకున్నారు. అనంతరం ఆలయ నిర్మాణం కోసం గ్రామంలోని మహిళలు తమ డబ్బులను విరాళంగా ఇవ్వడం ప్రారంభించారు.తిమ్మాపూర్ గ్రామంలో దాదాపు 850 మంది గృహలక్ష్మి లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో దాదాపు 100 మంది మహిళలు ఇప్పటికే విరాళాలు అందించారు. మొత్తంగా రూ.2.5 లక్షలు సేకరించడం జరిగింది.

# జనాభా గణనలో భాగస్వాములు కావాలి...

– అనంత డిఆర్ఓ మలోల

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 3:** భారత జనాభా గణన –20 27 లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, జగన్నాథ్ మజ్ హి జాయింట్ డైరెక్టర్ సెన్సెస్ విభాగం విజయవాడ తెలిపారు. మంగళవారం ఉదయం అనంతపురం జేఎన్టీయూ కళాశాలలో మూడు రోజులుగా జరగనున్న జన గణన పై శిక్షణ కార్య క్రమం ను డిఆర్ఓ మరియు జాయింట్ డైరెక్టర్ లు సంయుక్తంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, సెన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ దివాకర్, సిపిఓ అశోక్, డీఈవో ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజ నాయుడు, జడ్పీ సీఈవో శివశంకర్, మున్సిపల్ కమిషనర్ యశ్వంతరావు, తాసిల్దారులు హరికుమార్ రాజా, సూపర్డెంట్ కోఆర్డినేషన్ యోగేశ్వరి దేవి, తాసిల్దార్ , ఎంపీడీవో లు, మున్సిపల్ కమిషనర్లు ఏ ఎస్ ఓ లు ,టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తొలుత జాయింట్ డైరెక్టర్ సెన్సెస్ జగన్నాథ్ మజ్ హి మాట్లాడుతూ జనాభా లెక్కలు భారత ప్రభుత్వం యొక్క అత్యంత ముఖ్యమైన పరిపాలన సంస్థలలో ఒకటిగా ఉందన్నారు. ఇదిదేశవ్యాప్తంగా విధాన రూపకల్పన అభివృద్ధి ప్రణాళిక వనరుల కేటాయింపు మరియు సమర్థవంతమైన పాలనకు వెన్నముకగా పనిచేసే విశ్వసనీయమైన మరియు సమగ్రమైన డేటాను అందిస్తున్నందున క్షేత్రస్థాయిలోని అధికారులు అందరూ అనంతపురం జిల్లాకు సంబంధించి డిజిటల్ సెన్సెస్ 20 27 ప్రక్రియలో విజయంతం చేయాలని కోరారు. ముఖ్యంగా భారతదేశ డేటా సేకరణలో ఆధునికీకరణ మరియు సామర్థ్యం యొక్క కొత్త యుగం లోకి ప్రవేశిస్తుందని సాంప్రదాయ కాగితం ఆధారిత పద్ధతుల నుండి డిజిటల్ ప్లాట్ ఫామ్ కు మారడం ఒక ముఖ్యమైన సంస్కరణను సూచిస్తున్నట్టు



పేర్కొన్నారు. ఈ విధానం కచ్చితత్వాన్ని పెంచుతుందని నిజ సమయ పర్యవేక్షణలో ప్రారంభిస్తుందని లోపాలను తగ్గించి కార్యకలాపాలలో ఎక్కువ పారదర్శకతను నిర్ధారిస్తుందని తెలిపారు. ఈ పరివర్తనాత్మక చొరవను హోం వ్యహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ని రిజిస్టర్ జనరల్ మరియు సెన్సెస్ కమిషనర్ కార్యాలయం భారతదేశం నిర్వహిస్తోందని అన్నారు. అయితే సాంకేతికత ఒక శక్తివంతం అయినప్పటికీ విజయాన్ని నిర్ణయించేది మానవ అంశమని జనాభా గణన యొక్క నిజమైన బలం దాని క్షేత్రస్థాయి కార్యకర్తలు మరియు పర్యవేక్షక అధికారుల అంకితభావం, క్రమశిక్షణ మరియు సమగ్రతలో ఉందని తెలిపారు.

2027 జనాభా గణనను సజావుగా మరియు సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యం కార్యాచరణ స్పష్టత మరియు ఆచరణాత్మక అవగాహనతో శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా రాష్ట్రవ్యాప్తంగా రూపొందించబడిందని తెలిపారు. ఈ శిక్షణలో ఎలాంటి అనుమానాలు ఉన్నా కూడా నివృత్తిని చేసుకోవాలని రాబోయే రోజుల్లో ఈ ప్రక్రియకు అందరూ సన్నద్ధం కావాల్సి ఉంటుందని అందువలన ఈ శిక్షణ కార్యక్రమంలో జాగ్రత్తగా విషయాలను గ్రహించాలన్నారు.

డిఆర్ఓ మలోలా మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుండి ప్రారంభం కానున్న ఈ ప్రక్రియ ను సాంకేతికత తో జన



గణన 20 27 ను పక్కా సమాచారంతో సేకరించాలని సూచించారు. జనాభా లెక్కల వివరాల సేకరణలో భాగంగా ప్రతి కుటుంబంలోని ప్రతి ఒక్కరి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, స్థితిగతులు ఇతర వివరాలు నమోదు చేయడం జరుగుతున్నందున ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఇంటింటా ఖచ్చితమైన గణాంకాల వివరాలు సేకరించాలన్నారు. మండల తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఇతర అధికారులు ఆయా స్థాయిలో ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఖచ్చితమైన సమాచార సేకరణకు కృషి చేయాల న్నారు. అలాగే పౌరులు సైతం పక్కా సమాచారాన్ని మాత్రమే తెలిపాల్సి ఉంటుంది అన్నారు. ఇంటింటా ప్రజల వివరాలు నమోదు తో ఖచ్చితమైన గణాంకాలే దేశాభివృద్ధికి పునాదులవుతాయని సర్వేలో సేకరించిన ప్రతి డేటా పారదర్శకతతో పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు, అధికారులు సమన్వయ సహకారాలతో ఏప్రిల్ ఒకటి నుంచి నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం ప్రాజెక్ట్ ప్రజెంటేషన్ తో పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్లు మధుసూదన, కనకరాజు ,ఎస్ఓ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

# పంపనూరు లక్ష్మీనరసింహస్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



– వేలాది మంది భక్త జనం నడుమ సాగిన రథోత్సవం

– కుటుంబ సభ్యులు, స్థానిక నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 3:** రాప్తాడు నియోజకవర్గంలోనిఆత్మకూరు మండలం పంపనూరు కొండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం వైభవంగా సాగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. చంద్ర గ్రహణం నేపథ్యంలో అనుకున్న సమయం కంటే ముందే రథోత్సవాన్ని



నిర్వహించారు. ఉదయం 8గంటలకే ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. మడుగు తేరు ప్రారంభించారు. ఆ తర్వాత రథోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ఆమె కుటుంబ సభ్యులు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవంలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వందలాది మంది భక్తులు తరలిరావడంతో పంపనూరు కొండ జనసంద్రంగా మారింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని నిర్వాహకులకు, పోలీసులకు ఎమ్మెల్యే సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. త్వరలో పంపనూరు క్షేత్రంలో జరగబోయే అభివృద్ధి పనులతో ఈ ప్రాంతానికి ఒక ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఆమె అన్నారు...



# ఆవుల చంద్రశేఖర్ కు ప్రతిష్టాత్మక అవార్డు

## – ఘనంగా సత్కరించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అంకుశం ప్రతినిధి మంగళగిరి, మార్చి 03 :** రాష్ట్ర అటవీ శాఖ సీనియర్ అధికారి, ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్య నిర్వహణ అధికారి (సీఈవో) ఆవుల చంద్రశేఖర్ కు ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా మంగళవారం ప్రశంసాపత్రం, ఘనంగా సత్కారం అందుకున్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది "ఔషధ, సుగంధ మొక్కలు – ఆరోగ్యం – వారసత్వం – జీవనోపాధిని పెంపొందించడం" అనే అంశాన్ని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. "హనుమాన్" ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా మానవ – వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని పవన్ చెప్పారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ – వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన్' ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ –



వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో గాయపడిన, మరణించిన వారికి 4 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంట నష్ట పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వన్యప్రాణి సంరక్షణను బాధ్యతగా చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూమిపై మనుషులతో పాటు జంతువులకూ స్థానం ఉందని ఆయన అన్నారు. హనుమాన్ ప్రాజెక్టును పకడ్బంధీగా రూపొందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షణ ప్రదర్శనను పవన్ తిలకించారు. అటవీ వన్యప్రాణి సంరక్షణలో పాలుపంచుకున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీ శాఖకు రెస్క్యూ వాహనాలు, అంబులెన్సులను డిప్యూటీ సీఎం పవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతికశాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, పిసిసిఎఫ్ డా. పివి చలపతిరావు, ప్రభుత్వ సలహాదారు పి. మల్లికార్జునరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, పలువురు అదనపు పిసిసిఎఫ్ లు, సిసిఎఫ్ లు, సిఎఫ్ లు, డిఎఫ్ఓలు, రేంజ్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దిలీప్ తల్లిదండ్రులకు 50 వేలు ఆర్థిక సహాయం



**.పోరుమామిళ్ల /కాశినాయన, మార్చి 03(అంకుశం పత్రిక):** దిలీప్ తల్లిదండ్రులకు కడప డీసీసీ బ్యాంక్ ఛైర్మెన్ సూర్యనారాయణ రెడ్డి 50 వేల రూపాయలు తక్షణ సాయంగా అందచేశారు. ఈ సందర్బంగా డీసీసీ బ్యాంక్ ఛైర్మెన్ మాట్లాడుతూ... కాశినాయన మండలం గంగనపల్లికి చెందిన కొరియర్ బాయ్ దిలీప్ ను పెట్రోల్ పోసి హత్య చేయడం అనాగరికం, ధారుణం అనిఅన్నారు. ఈ సంఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. మంగళవారం గంగనపల్లి గ్రామాన్ని సందర్శించి దిలీప్ తల్లిదండ్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా వుండాలని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా 50 వేల రూపాయలు అందించారు. ఈ అమానుష సంఘటనకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని పోలీసులను కోరారు. భాదితులకు పూర్తి న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని, విశ్రమించేదిలేదని సూర్య నారాయణరెడ్డి అన్నారు. సమాజంలో ఇలాంటి ధారుణాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు అవసరం అన్నారు. భాధిత కుటుంబానికి ఆర్ధికంగా, న్యాయ పరంగా, భద్రతాపరంగా అండగా ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజవర్గ యువనాయకులు చెరుకూరి రవి కుమార్,డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్,అరవ శ్రీనివాసులు,భీరం జయరామిరెడ్డి, బాలిరెడ్డి, ప్రహ్లాద రెడ్డి, వెంకట్ రెడ్డి, మొగల్ రహమతుల్లా, రామయ్య, శంకర్ రెడ్డి, సిద్ధా రెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బరాయుడు యాదవ్, కరుణాకర్, సమరసింహారెడ్డి, సురేంద్ర,,వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏపీ మినిమం వేజెస్ అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్ రెంటపల్లి శ్యామ్





**అంకుశం న్యూస్ విజయవాడ మార్చి 3:** ఏపీ మినిమం వేజెస్ అడ్వయిజరీ బోర్డు డైరెక్టర్ గా నియమితులైన టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్ మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను మర్యాద పూర్వకంగా కలిశారు. గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసి తన నియామకంకు అన్ని విధాలుగా సహకరించినందుకు ఎంపీ శివనాథ్(చిన్ని)కు రెంటపల్లి శ్యామ్ ధన్యవాదాలు తెలిపారు. శ్యామ్‌ను ఎంపీ శివనాథ్ అభినందించారు. పదవికి వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు టిడిపి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్(చిన్ని) అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ బోర్డు ఛైర్మన్ , టిఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, టీఎన్‌టియూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మొకర ఆదిబాబు, విజయవాడ (గొల్లపూడి) మార్కెట్ యార్డు కమిటీ ఉపాధ్యక్షులు పాల మాధవ, టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లగూర చరణ్ యాదవ్, తూర్పు నియోజకవర్గ టిఎన్‌టీయూసీ అధ్యక్షులు రాయవరపు అశోక్, టిడిపి ఎస్‌సి సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు కామా నరసింహారావు, టిఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శి కూచిపూడి దిలీప్‌కుమార్, టిఎన్‌టీయూసీ నాయకులు కామా వెంకట నరసింహారావు, రెంటపల్లి నవీన్, గడ్డాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దిలీప్ కుటుంబ సభ్యులకు పరామర్శ, ఆర్ధిక సాయం

**.పోరుమామిళ్ల,మార్చి 03(అంకుశం పత్రిక):** దళిత యువకుడు దిలీప్ హత్యకు గురైన ఘటనపై బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ రితేష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం కాశి నాయన మండలంలోని గంగనపల్లి గ్రామంలో దిలీప్ మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుడు దిలీప్ తల్లి, దండ్రులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా వుండండి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను, జిల్లా కలెక్టర్ ను కోరారు. ఎస్ బివిఆర్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్వాడీల అరెస్టులు ఖండన - ఎస్ఎఫ్ఐ నాయకులు.

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 3:** అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఎస్ఎఫ్ఐ శ్రీ సత్య సాయి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున తెలిపారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వంను అమలు చేయండని అడిగినందుకు అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం దుర్మార్గం అని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా రోడ్డులో వారు బయటాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు.మా ప్రభుత్వంలో ఎటువంటి నిర్బంధం ఉండదు, మాది పరదాల ప్రభుత్వం కాదు అని ప్రకటించిన వారు అంగన్వాడీ మహిళలను తెల్లవారి జామున నిర్బంధించి విజయవాడకు 100 కిమీ ల దూరం తీసుకెళ్లడం సరైనది కాదు అని మండిపడ్డారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



# పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉచిత వైద్య శిబిరం

- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- సాధారణ పరీక్షలుతో పాటు గుండె, కంటి విభాగాల డాక్టర్లచే ఫ్రీ చెకప్స్ నిర్వహణ

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం మార్చి 3 :**అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని పోలీసులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పోలీస్ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా ఈరోజు మహిళల కోసం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ భాష, డిఎస్పీలు మహబూబ్ బాషా, శ్రీనివాసరావు, నీలకంఠేశ్వర్ రెడ్డి, పోలీస్ డాక్టర్ కౌసర్ బేగం, సిఐలు వెంకటేశ్వర్లు, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ యాదవ్, ఆర్ఐలు మధు, పవన్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. శిబిరంలో మహిళా పోలీస్ సిబ్బంది, +మీఖ లు, హోంగార్డులు, మహిళా ఆటో డ్రైవర్లు, డ్వాక్రా మహిళలు, తదితరులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు ఇ.సి.జి, 2 డి ఎకో, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు మరియు మందులు అందజేశారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని డాక్టర్లు సూచించారు.






# వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి కృషి





- ఎంపీ కేశినేని శివనాథ్
- స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు
- స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎంపీ శివనాథ్ దంపతులు

**అంకుశం న్యూస్ విజయవాడ మార్చి 3:** నెమలి వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. తిరువూరు నియోజకవర్గం గంపలగూడం మండలం నెమలి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి మహోత్సవాలు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మూడో రోజు సోమవారం రాత్రి నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవానికి హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ దంపతులకు ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారులు , స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం భక్తుల మధ్య కూర్చొని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య వైభవంత జరిగిని స్వామి వారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి స్వామి వారి అనుగ్రహం పొందారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయని, స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. వేణుగోపాలస్వామి కొలువైన నెమలి ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆ వేణుగోపాలస్వామిని ప్రార్థించినట్లు ఎంపీ తెలిపారు. నెమలి వేణుగోపాలస్వామి ఆలయాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. రానున్న కాలంలో ఆలయానికి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మహోత్సవాలు ముగిసిన అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని అర్చకులు కన్నుల పండుగలా నిర్వహించారని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పునీతులయ్యారని చెప్పారు. ఉత్సవాలను పురస్కరించుకుని సమగ్ర ఏర్పాట్లు చేసిన ఆలయ పాలకమండలి ధర్మకర్తలు, అర్చకులు, అధికారులకు ఎంపీ శివనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మార్చి 15న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగ మహోత్సవం





- మార్చి 14 అంకురార్పణ

**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 3:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మార్చి 15న తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం మార్చి 14వ తేదీ సాయంత్రం 6 గం.ల నుండి 8 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు. ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా మార్చి 15న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహంచనున్నారు.

మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.

## అనంతలో రేపు జర్నలిస్టులకు 4 తేదీ న హెల్మెట్ల పంపిణీ

APWJU
ANDHRA PRADESH WORIKING JOURNLIST UNION







- అనంతపురం ప్రెస్ క్లబ్ నందు పంపిణీ కార్యక్రమం
- మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ సహకారం
- మచ్చా రామలింగారెడ్డి
- రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 3:** అనంతపురం జిల్లాలో జర్నలిస్టులకు ఎక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకూడదు అన్న ఉద్దేశంతో వర్కింగ్ జర్నలిస్టు రోడ్డు ప్రమాదం గురికాకుండా ఉండాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రేపు అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ మచ్చ రామలింగారెడ్డి తెలిపారు రేపు ఉదయం జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆర్ డి టి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ కొప్పలమీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ తదితరులు పాల్గొని జర్నలిస్టులకు హెల్మెట్లనుపంపిణీ చేస్తారని మచ్చ తెలిపారు ఈ కార్యక్రమానికి కొప్పల మీనాక్షమ్మ ఫౌండేషన్ మరియు రవి కాంత్ రమణసహకారం అందించిన వారు సహకారం తదితరులు అందించారని వారి సహకారంతో ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మచ్చ అన్నారు జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ రేపు ఉదయం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తారీఖున ఉదయం 10 గంటలకు ఉచిత హెల్మెట్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది

హెల్మెట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. వర్కింగ్ జర్నలిస్టులు గమనించగలరు వారు మాత్రమే సమావేశానికి రావాలి హెల్మెట్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న జిల్లావ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ కి వచ్చి వారి హెల్మెట్లు తీసుకొని పోగలరు .

## "దివ్యాంగుల మూడు చక్రాల స్కూటర్ అర్హత ఎంపిక శిబిర కార్యక్రమం రద్దు".

**అంకుశం న్యూస్ పుట్టపర్తి మార్చి 3:** శ్రీ సత్య సాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి పట్టణంలో ఈ నెల అనగా 05 -03-2026 వ తేదీన జరగవలసిన దివ్యాంగుల మూడు చక్రాల స్కూటర్ అర్హత ఎంపిక శిబిర కార్యక్రమం అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా రద్దు చేయబడింది.. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా దరఖాస్తు చేసుకొన్న దివ్యాంగులు ఈ విషయాన్ని గమనించాలని, తదుపరి తేదీని ప్రకటించే వరకు ఎవరు కూడా పుట్టపర్తి కి రావద్దని జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలియజేసారు.

## ఇస్కాన్ గోశాలకు భారీ విరాళం: దాతల ఉదారత



**రాప్తాడు అంకుశం న్యూస్ మార్చి 3:** అనంతపురం జిల్లా రాప్తాడు మండలం మరూరు గ్రామానికి చెందిన ప్రముఖ దాతలు, పుణ్య దంపతులు తమ్మినేని నరసింహులు, తమ్మినేని రాజకుమారి తమ ఉదారతను చాటుకున్నారు. అనంతపురంలోని ఇస్కాన్ గోశాల నిర్వహణ కోసం వారు రూ.14 లక్షల 17 వేల భారీ విరాళాన్ని అందజేశారు. గోరక్షణ, గోసేవ పట్ల తమకున్న భక్తిని చాటుకుంటూ వారు ఈ ఆర్థిక సాయాన్ని ఇస్కాన్ ప్రతినిధి దామోదర్ గౌరంగ్ ప్రభుదాస్ కు వ్యక్తిగతంగా అందజేశారు. కాగా, ఈ దంపతులు గతంలో కూడా గోశాల అభివృద్ధి కోసం రూ.12 లక్షలను విరాళంగా అందజేయడం గమనార్హం. వీరి సేవా దృక్పథాన్ని, గోశాల పట్ల చూపుతున్న మక్కువను స్థానికులు, ఇస్కాన్ ప్రతినిధులు కొనియాడారు.

## హోలీ కానుకగా బంజారాలకు మిక్సీలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

- నియోజకవర్గంలోని అన్ని తాండాలకు స్వంత నిధులతో అందజేత





**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం మార్చి 3:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బంజారాలు అత్యంత ప్రత్యేకంగా, ప్రతిష్టాత్మకంగా జరుపుకునే హోలీ పండుగను పురష్కరించుకుని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు తాండాలలో నివసిస్తున్న ప్రతి ఇంటికి పండుగ మరింత సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో కానుకగ తన స్వంత నిధులలు 21,30,000 లక్షల రూపాయలతో 710 మిక్సీలను పంపిణీ చేశారు..నేడు నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం మండలంలోని ఎగువ తాండా, దిగువతాండా, లక్ష్మీపురంతాండా గ్రామాలలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి గారు, సర్పంచులు రామ్మోహన్, లాల్ కృష్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ధను నాయక్, క్లస్టర్ ఇంచార్జ్ లు ఉమేష్, భోగేష్, వాలేనాయక్ లతో కలసి మిక్సీలను పంపిణీ చేయగా, కంబదూరు మండలం చెవిటి వంక తాండాలో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు మండల కన్వీనర్ శివన్న, సీనియర్ నాయకుడు గాజుల శ్రీరాములు, నాగరాజు, స్థానిక నాయకులతో కలసి కానుకలను అందజేయగా, కుందుర్పి మండలం ఎస్ మల్లాపురం గ్రామంలో నాగభూషణ చౌదరి, రాజేష్, మండల కన్వీనర్ ధనుంజయ, రాఘవేంద్ర బాబు, స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేయగా, బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి వంకతాండాలో వరుణ్, ధర్మేంద్ర, సాయి, లోకనాథ్, ఇరిగేషన్ డైరెక్టర్ బాల లోకేష్, మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సర్పంచులు తిమ్మప్ప చౌదరి, రామకృష్ణ నాయక్, గ్రామ కన్వీనర్ మధుసూదన్, రవీంద్ర నాయక్ తదితరులతో కలసి పంపిణీ చేయగా, శెట్టూరు మండలం మాకోడికి తాండాలో వరుణ్, ధర్మేంద్ర, సాయి, లోకనాథ్, బాల లోకేష్, కన్వీనర్ టీఆర్ తిప్పేస్వామి, గురుప్రసాద్, రామరాజు, ప్రభాకర్ రెడ్డి, క్లస్టర్ మురళి, షేక్యానాయక్ తదితరులతో కలసి మిక్సీలను అందజేశారు...

## చంద్రగ్రహణం కారణంగా శ్రీశైలం మల్లన్న ఆలయ ద్వారాలు మూసివేత

**అంకుశం న్యూస్ శ్రీశైలం మార్చి 3:** వేకువజామున 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి సుప్రభాతసేవ, ప్రాతకాల పూజలు, మహామంగళహారతులు తెల్లవారుజామున 4:30 నుండి 5:30 వరకు భక్తులను శ్రీస్వామి అమ్మవారి అలంకార దర్శనానికి అనుమతించిన దేవస్థానం ఉదయం 6 గంటలకు శ్రీస్వామి అమ్మవారి ఉభయ,పరివార ఆలయ ద్వారాలను మూసివేసిన అర్చకులు. తిరిగి సాయంత్రం 7:30 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ఆలయశుద్ధి, సంప్రోక్షణ రాత్రి 9 గంటల నుండి 10:30 వరకు భక్తులకు శ్రీస్వామివారి అలంకార దర్శనానికి అనుమతి ఈరోజు ఆర్జిత, శాశ్వత, పరోక్షసేవలు శ్రీస్వామి అమ్మవారి కల్యాణోత్సవం నిలుపుదల.





## వైభవంగా మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం

- సతీసమేతంగా పాల్గొన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్
- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు



**అంకుశం న్యూస్ మంగళగిరి మార్చి 3:** మంగళగిరి: మంగళగిరిలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 12 గం.లకు దేవస్థానం ఉత్సవ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీవారి కళ్యాణ మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రభుత్వం తరపున నారా లోకేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక ఆశీర్వచనాలు పొందారు. అంతకుముందు దేవాలయ ప్రాంగణానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, నారా బ్రాహ్మణి దంపతులకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. స్వామి వారి దివ్య కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్